తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం,22.10.2024 | పేజీలు : 08
Follow :

# జోరుగా ఇసుక రవాణా

## మన సంపద పక్క రాష్ట్రాలకు

**బిచ్కుంద అక్టోబర్ (జనంసాక్షి):** ఎన్నో సంవత్స రాలుగా కొట్లాడి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సంపద పక్క రాష్ట్రాలకు బడా నాయ కులతో చేతులు కలిపి తరలిస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు అడ్డగోలుగా అక్రమ ఇసుక రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. జీరోలో నింపి కర్ణాటక , మహారాష్ట్ర, ఛత్తీస్గఢ్ వంటి రాష్ట్రాల్లో ఇసుకను తరలిస్తున్నారు. కాగా ఇసుకాసురులకు బిచ్కుంద మండల పోలీసులు మరియు రెవెన్యూ శాఖ అధికారులు వత్తాసు పలుకుతూ సహకరిస్తు న్నారని జనాల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఒకప్పుడు ఇసుక మేటలతో సుందరంగా కనిపిం చిన నదీ పరివాహక ప్రాంతాలు కొందరు స్వార్థ పరులు, అక్రమార్కుల చర్యల కారణంగా స్వరూ పాన్ని కోల్పోతున్నాయి.



పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా దాన్ని అరికట్టాల్సిన అధికారులు అదేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

**అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు:తహసీల్దార్ సురేష్:సీఐ నరేష్**

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల తహశీల్దార్ సురేష్ మరియు బిచ్కుంద వలయాధికారి జగడం నరేష్ అన్నారు. కేవలం డీడీ కట్టి, అన్ని అనుమతులు తీసుకుని ఇసుక రవాణా చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే సహించేది లేదని వారన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి

**కేంద్ర కార్మిక శాఖ మంత్రికి బండి సంజయ్ వినతి**

**సానుకూలంగా స్పందించిన మన్సూక్ మాండవీయ**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) :**కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం రోజు కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయను కోరారు. న్యూఢిల్లీలో కొద్దిసేపటి క్రితం మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చే స్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. బండి సంజయ్ విజ&ఝప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ అతి త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ శాఖ నూతన ఏఈగా అశోక్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల విద్యుత్ శాఖ ఏఈగా నాల అశోక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సబ్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, లైన్ ఇన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రావు సైతం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజేంద్ర కుమార్ పోత్క పల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో జూలపల్లి మండలం నుండి అశోక్ కమాన్ పూర్ కు బదిలీపై వచ్చారు. అలాగే రవి వర్మ గోదావరిఖని బదిలీ కాగా ఆయన స్థానంలో పెద్దపల్లి ఎస్ ఈ కార్యాలయం నుండి శ్రావణ్ కుమార్ బదిలీపై వచ్చారు. అలాగే లైన్ ఇన్ స్పెక్టర్ మతిన్ ఎన్టిపిసి కు బదిలీ కాగా ఆయన స్థానంలో సత్యనారాయణ అల్లూరు నుండి కమాన్ పూర్ వచ్చారు. మీరు ముగ్గురు సోమవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. కాగా వీరికి లైన్మెన్ ఓదెలు, నాగరాజు, శ్రీనివాస్, జలపతి, బోస్ కుల చంద్రమౌళి, ధరం సింగ్, వెంకటస్వామిలు శాలువాతో సత్కరించి పూల బోకే అందజేశారు.



## ప్రజావాణి వెలవెల

**ఫిర్యాదులు నిల్**

**పిట్లం,అక్టోబర్21,(జనంసాక్షి):** మండల కేంద్రంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఎలాంటి ఫిర్యాదులు అందలేవని పేర్కొన్నారు.ఏదయినా సమస్య ఉంటే ప్రజావాణిలో దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు.మండల ప్రత్యేక అధికారి వామన్ రావ్,మండల అభివృద్ధి అధికారి కమలాకర్, పంచాయతీ అధికారి యాదగిరి,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు అని తెలిపారు.

# కట్టుదిట్టంగా కొనుగోళ్లు

**రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**చిన్న కల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

**సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల , దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి సన్నద్దంగా ఉండాలని



కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని, టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు.సన్న రకం దాన్యం నాణ్యత

మిగతా 2లో..

## హెచ్ఆర్సిసిఐలో నిమామకం

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ గా బతిని రాజమల్లు**

**కరీంనగర్(జనంసాక్షి):**హెచ్ఆర్ సిసిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షులు ఎస్.వి. రమణయ్య, రాష్ట్ర అధ్యక్షులు డబ్బేటి శ్రీనివాస్, సంస్థ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. జిల్లాల నుండి సంస్థ సభ్యులను చైర్మన్లుగా నియమించడం జరిగింది. ఉమ్మడి కరీం నగర్ జిల్లా చైర్మన్ గా బత్తిని రాజమల్లు ను నియమించారు.



# దళారులను ఆశ్రయించొద్దు

**వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**బోయిన్ పల్లి అక్టోబర్ 21 (జనంసాక్షి)**

బోయినపల్లి మండలంలోని తడగొండ ,అనంతపల్లి , బోయిన్ పల్లి,కోదురుపాక , జగ్గారావు పల్లి, మాన్వాడ, మల్లాపూర్ నర్సింగాపూర్, విలాసాగర్ మర్లపేట గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట దళారులకు విక్రయించకుండా నేరుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చి విక్రయించాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారంగా రైస్ మిల్లర్ల తో కుమ్మక్కై



బస్తాకు నాలుగు కిలోల చొప్పున కట్ చేసి రైతులను మోసం చేసిందని అన్నారు. ఇప్పటికైనా రైస్ మిల్లర్లు ఏమైనా ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టి తీసుకురావాలని అవసరమైతే వారి లైసెన్స్ క్యాన్సిల్ చేయడంతో పాటు పిడి యాక్ట్ కూడా నమోదు చేపిస్తామని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ఏమన్నా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామనీ

మిగతా 2లో..

# బాధితులకు సత్వర న్యాయం

**గ్రీవెన్స్ డే ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల బ్యూరో, అక్టోబర్ 21,(జనంసాక్షి):ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమ వారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.



జనంసాక్షి



## పరిశుభ్రతపై కళా ప్రదర్శన

కోనరావుపేట(జనంసాక్షి):రాజన్న సిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ ల ను అర్హులైన ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామపంచా సిబ్బందికి అం దించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత,సీజనల్ వ్యాధుల పై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. సాంస్కృతిక సారథి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు. కళాకారులు గడ్డం దేవయ్య పూడూరు సంజీవ్ అంతర్పుల ఝాన్సీ లావణ్య కిన్నర శ్రీలత అనుముల శిరీష ప్రజలు అధికారులు పాల్గొన్నారు

## శివాలయంలో రుద్ర హోమం



రాయికల్ అక్టోబర్ 21(జనంసాక్షి):రాయికల్ పట్టణంలో గత కొన్నినెలల క్రితం ఆలయ పూజారి నిర్వాహకులు శివలింగం శివైక్యం కావడంతో ఆలయం కళ తప్పి వేలవేల పోయింది భక్తులు రాక తగ్గడంతో పూజారి లేకపోవడంతో ఆవేదనకు లోనయిన శివ భక్తులు ఆలయ పునరు వైభవానికి నడుం బిగించారు,పేర్లు ప్రతిష్ఠల కోసం పాకు లాడకుండ మన శివాలయం పేరా వాట్స్ అప్ సామజిక మధ్యమ సమూహంగా ఏర్పాడి ఆలయం యాజమాన్యంతో మాట్లాడి ఆలయానికి భక్త జన సహకారంతో కలర్ లు,వాటర్ ట్యాంక్ ,హనుమాన్ ఆలయం చుట్టూ రైలింగ్ కంచె ఏర్పాటు పాటు ఆలయ పూజారిని ఏర్పాటు చేశారు.ఆలయం రోజు పూజాలు జరుగుతున్నాయి. బ్రాహ్మణోత్తములచే మాహా రుద్రా హోమం నిర్వహించారు. శివాలయ సంప్రోక్షణ చేసిన అనంతరం స్వచ్ఛంద్ధంగా బ్రాహ్మణ పండితులు పూజాలు నిర్వహించగా వేలాదిగా తరలి వచ్చిన భక్తులు స్వామి వారి దర్శించుకుని పూజాది కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం మహాన్నదానంలో అన్నప్రసాదాలు స్వీకరించారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు



రాయికల్ అక్టోబర్21 (జనంసాక్షి):రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో సుమారు 390 పశువులకు , సింగరావుపేట గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు అదనపు పశు వైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ వ్యాధి ప్రధానంగా వ్యాధి గ్రస్త జీవాల నుండి ఆరోగ్యమైన జీవాలకు సోకుతుంది. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్లు ఎలిగేటి రవీందర్, వెటరినరీ అసిస్టెంట్ కట్కం రమేష్, కార్యాలయ సహాయకులు షేక్ అహ్మద్, తలారి బక్కయ్య, అనిల్ , పోచయ్య , రైతులు వెంకట సుబ్బారావు, వెంకటేశం, మందుల రాజాం, మందాటి కొమురయ్య, రాజేష్, రవి , కృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సులబ్ కాంప్లెక్స్ కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ వెంటనే చెల్లించాలి

సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక నాయకులు
శనిగల శ్రీనివాస్

**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులబ్ కాంప్లెక్స్ కాంట్రాక్ట్ కార్మికులకు 5వేల రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక నాయకులు శనిగల శ్రీనివాస్, కోట వెంకన్నలు సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సివిల్ కార్యాలయం ముందు ధర్నా చేసి మాట్లాడారు. సులబ్ కాంట్రాక్టు కార్మికుల లిస్టు ఇప్ప టివరకు పంపకపోవడం నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నిం చారు. దసరా పండుగ అయిపోయినప్పటికీ ఇప్పట వరకు బోనస్ సులబ్ కార్మికులకు బోనస్ డబ్బులు కార్మికుల ఖాతాలో వేయకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారన్నారు.సింగరేణిలో సులబ్ కాంప్లెక్స్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న కార్మికులకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఈపీఎఫ్ అమలు




చేయాలని పోరాటాలు,వినతి పత్రాలు చేస్తున్నా ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంస్థ గాని, సింగరేణి యాజమాన్యం స్పందించడం చాలా బాధాక రమన్నారు. నేడు ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడంతో సులుబ్ కార్మికులు రోగాల బారిన పడి చనిపోతున్నా రన్నారు. ప్రధానంగా సులబ్ కార్మికులు వాడే కెమికల్స్ ఫినాయిల్ బ్లీచింగ్ పౌడర్, యాసిడ్, వల్ల కండ్లు, ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయని, సేఫ్టీ పరికరాలు ఇవ్వకపోవడంతో గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయన్నారు.కొమరయ్య, సమ్మయ్య, బాలయ్య, శ్రీకాంత్, రాధా, రవి, దామోదర్ పాల్గొన్నారు.



## విద్యార్థిని సన్మానించిన ఎస్సై గణేష్

**ముస్తాబాద్(జనంసాక్షి):** మండలం నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సిరివేరి వికాస్ వర్ధన్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి , ఈనెల 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ లో పాల్గొన్న ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొని ఉత్తమ ప్రదీభ కనబరిచిన విద్యార్థిని ముస్తాబాద్ ఎస్సై గణేష్ విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించారు కానిస్టేబుల్ దామోదర్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు

## దివ్యంగులకు ఉచిత బస్ పాసుల పంపిణీ



సైదాపూర్ (జనంసాక్షి):మండలం దుద్దేనపల్లి గ్రామపంచాయితీ కార్యాలయంలో సోమవారం రోజున ఉడిగే విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా వచ్చిన హుజురాబాద్ డిఎమ్ చేతులమీదుగా దివ్యంగులకి ఉచిత బస్ పాస్ లు పంపిణీ చేశారు, అనంతరం మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ దివ్యంగులు ఆర్టీసీ ఉచిత బస్ పాస్లు వినియోగిం చుకోవాలి.పంచాయితీ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, మాజీ సర్పంచి తాటిపల్లి యుగంధర్ రెడ్డి , ఆదిరెడ్డి,మరియు ఆర్టీసీ సిబ్బంది బోల్ల హరీష్ , జెట్టి కనకయ్య,అంజయ్య, శ్రీనివాస్, రవి, రాజయ్య, రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమి విక్రయంలో మోసం

- వ్యక్తులపై కేసు నమోదు

వీణవంక అక్టోబర్ 21 (జనంసాక్షి)వీణవంక మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన మేక రమేష్ కు కరీంనగర్ కు చెందిన అన్ రెడ్డి ప్రకాష్ రెడ్డి.అన్ రెడ్డి అరుణ లు వారికున్న ఏడెకరాల 19 గుంటలు భూమి కు 71 లక్షల 50 వేలకు అమ్ముతామని నమ్మబలికి మొత్తం రూపాయలు ముట్టిన తర్వాత ఐదు ఎకరాల 32 గుంటలు మాత్రమే పట్టా చేసి మిగతా భూమిని పట్టా చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని మేక రమేష్ కు అమ్మిన భూమి రిజిస్ట్రేషన్ చేయమని అడిగితే చంపుతామని బెదిరిస్తున్నారని నా వద్ద భూమికి సంబంధించిన పైసలు తీసుకొని మోసం చేసినారని మేక రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు



## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎస్సై మహేం దర్, సిబ్బంది పోలీస్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తదనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎస్సై మహేందర్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల ఫలితం మరువలేనిదని, మన కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. పోలీస్ సిబ్బంది, ప్రజలుఉన్నారు.

**ముత్యాలమ్మ ఆలయ సంఘటన నిరసనగా ..**

## ఎడపల్లి బంద్ విజయవంతం



ఎడపల్లి(జనంసాక్షి ) : ముత్యాలమ్మ ఆలయం విధ్వంసంతో ఘటనలో లాఠీ చార్జిని ఖండిస్తూ మండల కేంద్రంలో బిజెపి, విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ వాహినిల అధ్వర్యంలో ఎడపల్లి బంద్ పాటించడంతో పాటు సంఘవిద్రోహుల దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రాంచందర్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, బిజెపి మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, శివచైతన్య, బూత్ అధ్యక్షులు దేవర్ల నవీన్, కట్కం సుధాకర్, వీరేందర్, ద్యాకం సాయిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, నాయకులు ప్యాట గంగాధర్, కంజరి ప్రదీప్, అనిరుధ్ గౌడ్, హిందూ వాహిని జిల్లా కార్యదర్శి మిసాల రఘు పాల్గొన్నారు.

## పలువురికి జైలు శిక్ష

బోధన్(జనంసాక్షి) : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ లో మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తిని సీఐ వెంకటనారాయణ బోధన్ కోర్ట్ లో హాజం పరచగా జడ్జి శేష తల్పసాయి ఒక రోజు జైలు శిక్ష విధించి రూ.1000 చొప్పున జరిమానా విధించి ము గ్గురికి జరిమానా విధించడం జరిగింది.అలాగే100 కు కాల్ ను దుర్వినియోగం చేసి పోలీసుల సమయానికి నష్టం కలిగించే విధంగా ప్రవర్తించిన వ్యక్తిని ఒక రోజు జైలు శిక్ష విధించినారు

## కట్టుదిట్టంగా కొనుగోళ్లు

వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు.ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్,ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంట పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల,సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

## దళారులను ఆశ్రయించొద్దు

అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత వ్యవసాయ అధికారి ప్రణీత సింగిల్ విండో చైర్మన్లు బోయినపల్లి వెంకటరమణ రావు, ముదుగంటి సురేందర్ రెడ్డి,తీపి రెడ్డి కిషన్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ , మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ల తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఆలయాల కోసం రహదారి సర్వే చేయండి



చొప్పదండి, అక్టోబర్ 21 (జనంసాక్షి):పట్టణంలోని పురాతన దేవాలయం శివకేశవ ఆలయం ఎల్లమ్మ ఆలయం పెద్దమ్మ ఆలయం మడేలయ దేవాలయం సరస్వతి దేవాలయం సమ్మక్క సారలమ్మ గద్దెలు, దుర్గా మాత గుడి తదితర దేవాలయాలకు వెళ్లేందుకు వీలుగా పాతదారిని సర్వే జరిపించాలని సమ్మక్క సారలమ్మ ఉత్సవ కమిటీ కార్యనిర్వాహకుడు చీకట్ల లక్ష్మయ్య జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కు వినతి పత్రం అందజేశారు.చొప్పదండిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవానికి హాజరైన కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కలెక్టర్ తహసిల్దార్ నవీన్ కుమార్ కు సర్వే చేసి రహదారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ టౌన్ అధ్యక్షులుగా గొడిశాల రమేష్

కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి) : కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గొడిశాల రమేష్ ని తెలం గాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ టౌన్ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా గొడిశాల రమేష్ మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి నాకు అవకాశం కల్పించిన డాక్టర్ చీమ శ్రీనివాస్ కి ముఖ్య సలహాదారు ఓరుగంటి ఆనంద్ కి రాష్ట్ర నాయకులకు, జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామికి మండల ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గంభీరావుపేట అక్టోబర్ 21 జనంసాక్షి: గంభీరావుపేట మండల కేంద్రంలోని నాగంపేట మల్లు పల్లె రాజేశ్వరరావు నగర్ గ్రామాలలోని వడ్ల కొనుగోలు కేంద్రాలను గంభీరావుపేట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి చేతుల మీదుగా మూడు గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి సీఈవో సందుపట్ల రాజిరెడ్డి సింగిల్ విండో మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్దుల రమణ మల్లారెడ్డి రాగుల అంజిరెడ్డి మల్యాల రాజ్ వీర్ సత్యం గంగరాజు గౌడ్ ఎంపీటీసీ పరుశరాములు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటి కిషన్ గౌడ్ బాలయ్య ఆనందం మరాఠీ భూదయ్య శేఖర్ హరీష్ పిట్ల బాబు గొల్లెని నర్సింలు బాదావత్ రాజు నాయక్ వివిధ గ్రామాల రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి



**సిరిసిల్ల టౌన్ అక్టోబర్ 21 (జనం సాక్షి)**రైతులు ఆరుగాలం కష్టపడి పండిం చిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు. సిరిసిల్లా పెద్దూరులోని ఎనిమిదవవార్డు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందంకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా గుర్తించబడి ఏర్పాటు చేయబడిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు వరి ధాన్యాన్ని అమ్మాలని,అదేవిధంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితిని అంచనా వేస్తూ ధాన్యాన్ని ఆరబెట్టడం అలాగే తాలు,మట్టి బెడ్డలు లేకుండా ధాన్యాన్ని శుభ్రపరిచి కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని రైతులను కోరుతున్నామన్నారు. అంతేకాకుండా రైతులను నీడ పట్టున ఉంచడానికి చలువ పందిర్లు, మంచినీటి వసతి ఒక పద్ధతి ప్రకారం గా రైతుల వద్ద నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసేలా టోకెన్ నెంబర్లు ఏర్పాటు చేసి ఒక ప్రణాళికతో వరి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా వరి ధాన్యం కొనుగోలు కేంద్రము నిర్వహించాలని నిర్వాహకులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో వరి ధాన్యం కొనుగోలు చేసేలా తగు చర్యలు చేపడుతూ ఒకవేళ దురదృష్టవశాత్తు తడిసిన ధాన్యం ఉన్నా దాన్ని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ను ఇస్తానంటున్న ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రకటించిన విధంగా అన్ని రకాల ధాన్యాలకు బోనస్ లు ఇవ్వాలని అలాగే రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు సంక్షేమం కోసం కృషిచేయాలనిరాష్ట్రప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా ఏఎంసీ చైర్మన్ వేముల స్వరూప తిరుపతి రెడ్డి, ఫ్యాక్స్ పెద్దూరు చైర్మన్ జెల్లా కిషన్, కౌన్సిలర్ సభ్యులు చెన్నమనేని కీర్తి కమలాకర్ రావు, లింగంపల్లి సత్యనారాయణ, భూక్య రెడ్డి నాయక్ పాల్గొనగా, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ఎర్రవెల్లి రమణ రావు, ఏ ఏం సి డైరెక్టర్లు, పుర ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీల రైతులు మరియు హమాలీ సంఘం వారు తదితరులుపాల్గొన్నారు.

## ఆదివరాహ సన్నిధిలో తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక పూజలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం కమాన్ పూర్ లో గల ఆదివ రాహ స్వామి సన్నిధిలో సోమవారం తెలంగాణ ఉద్యవ ంకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , రాష్ట్ర కార్యదర్శి కదార కళాధర్ రెడ్డిల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పెట్టిన 250 గజాల స్థలం వెంటనే ఇవ్వాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , ఉద్యమకారులకు 250 గజాల స్థలము, అమరుల కుటుంబాలకు 25 వేల పెన్షన్ హెల్త్ కార్డు ఉచిత బస్ రైలు పాస్, తెలంగాణ ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలి. స్వాతంత్ర సమరయోధులకు ఇచ్చినటువంటి వసతులన్నీ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకు అవకాశం కల్పించాలి. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోఉద్యమకారులను గుర్తించి సముచిత స్థానం కల్పించాలని, ఉద్యమకారులకు 250 స్థలంతో పాటు ఇంటి నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం , రాష్ట్ర కార్యదర్శి కదార కళాధర్ రెడ్డి , పిడుగు భీమలింగం , రాహుల్ , పిట్టల బాలకృష్ణ ,గోగుల కాసు రాజయ్య , అనిల్ , పిట్టల సదయ్య , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐ టి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని రామగిరి మండలం ముత్యాల గ్రామానికి చెందిన సుందిళ్ల నవీన్ కు 4 లక్షలు ఎల్ ఓ సి మంజూరు చేసి ఇప్పించారు. నవీన్ ఊపి రితిత్తుల సమస్యకి కు సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందు తున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి 4. 00 లక్షలు ఎల్ఓసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు సోమవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబు కు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర ఫిషరీష్ చైర్మన్ కు వినతిపత్రం అందజేసిన మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



**మంథని, (జనంసాక్షి ) :** హైద రాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ లో గల రాష్ట్ర మత్స్య పారిశ్రా మిక సహకార సంఘం కార్యా లయంలో ఫిషరిష్ చైర్మన్ మె ట్టు సాయికుమార్ ని సోమ వారం మత్స్యశాఖ జిల్లా డైరె క్టర్ పోతరవేని క్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. గత శని వారం మంథని మండ లానికి సంబంధించిన ఉచిత చేప పిల్ల ల పంపిణీ సందర్భంగా చిన్నసైజ్ నాణ్యత లేని చేప పిల్లలను పంపిణీ చేసిన వారిపై చర్యలు తీసుకొని గత సంవత్సం నుండి పెండింగ్ లో ఉన్న సొసైటీ కి నూతనత్వరగాతమకు అందించాలని రాష్ట్ర చైర్మన్ కి వినతి పత్రం అందజేశారు.

## సుభాన్ విగ్రహానికి నివాళులర్పించిన ఎస్సై



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం పోలీస్ అమరవీ రుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. పోలీస్ స్టేషన్ ముందు గల దివంగత ఎస్సై ఎంఏ.సుభాన్ విగ్రహానికి కమాన్పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ తో పాటు ఏ. ఎస్. ఐ బాలాజీ నాయక్, పోలీస్ సిబ్బంది అలాగే అమరవీరుడు సుభాన్ కుటుంబ సభ్యులు ఇర్ఫాన్, అంజుమ్, అర్షియా, అఫ్రా లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మ గౌరవ సభ విజయవంతం చేయండి



**గంభీరావుపేట అక్టోబర్ 21 జనం సాక్షి** మాదిగ మాదిగ ఉప కులాల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని ఈరోజు గంభీరావుపేట మండలంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చలో సిరిసిల్ల కరపత్రం రిలీజ్ చేయడం జరిగింది ఇందులో భాగంగా దళిత నాయకులు మాట్లాడుతూ బుధవారం రోజున జరిగే మాదిగ ఉపకులాల ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలు సిరిసిల్లాలో నిర్వహించు ఆత్మగౌర సభలో వేలాదిగా పాల్గొని విజయవంతం చేసి మాదిగ మాదిగల ఉపస ంఘాల బలమేంటో తెలియాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు దీనికి ముఖ్య అతిథిగా మందకృష్ణ గారు అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ సాధించిన మాదిగ బిడ్డలను మనం కృతజ్ఞతలు గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని సిరిసిల్ల మాదిగ మాదిగ ఉపసంఘాలను ప్రజలు మేధావులు విద్యార్థులు సమిష్టిగా ఐక్యమత్యంతో మందకృష్ణ గారిని గౌరవిం చాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలుపరచిన బాధ్యత మన మాదిగ మంత్రులు మాదిగ శాసనసభ్యులపై ఉన్నది అని పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమానికి దళిత నాయకులు ఇరిగి సందీప్ శనిగారపు నరేష్ ఎర్రోళ్ల భీమ్రావు తో పాటు పలు దళిత నాయకులు తిరుపతి విజయ్ అంజయ్య స్వామి శివ శ్రీను పాల్గొన్నారు

## గీత కార్మికుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన గర్రెపల్లి వెంకటేష్ అనే గీత కార్మికుడు ఈత చెట్టు పైకి ఎక్కి ఈత కల్లు దించే సమయంలో తాను ఎక్కిన నిచ్చెన జారిపడటంతో అదుపుతప్పి క్రింద పడిపోగా గాయాలయ్యాయి తీవ్ర గాయా లయ్యా యి. పెద్దపల్లి ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న గర్రెపల్లి వెంకటేశం ను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఎస్ ఎస్ అన్వర్, జిల్లా నాయకులు రంగు సత్యనారాయణ గౌడ్, సయ్యద్ ఇక్బాల్ తదితరులు పరామర్శించారు.

## శాతవాహన వీసీ ని కలిసిన బీసీ నాయకులు



**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 21 (జనంసాక్షి)**శాతవాహన నూ తన వీసీ ని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడె ంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ లు సోమవారం శాతవాహన యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు చేపట్టిన ఉమేష్ కుమార్ కు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వీసీ తో మాట్లాడుతూ యూనివర్సిటీ పరిదిలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు, బి.ఎడ్, ఎమ్.ఎడ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే జాబ్ ఓరియెంటెడ్ కోర్సు లు ఏర్పాటు చేయాలని కోరారు.

## ప్రజావాణికి హాజరు కానీ అధికారులు



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 21 (జనంసాక్షి).ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన తీరుతాయని ఉద్దేశంతో ప్రజావాణి కార్యక్ర మాన్ని ప్రతి మండల తాసిల్దార్ కార్యాల యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహిస్తుంటారు. వేములవాడ అర్బన్ తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమంలో కేవలం ఐసిడిఎస్ ఆధ్వర్య ంలో సంబంధిత అధికారి మాత్రం హాజరు కాగా మండలంలోని పలు శాఖల అధికారులు రాకపోవడంతో ప్రజల సమ స్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడుతుంది. వెంటనే జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కానీ అన్ని శాఖల అధికారులపై చర్యలుతీసుకోవాలనిప్రజలుకోరుతున్నారు.

# మెడికల్ బోర్డులో అవకతవకలు లేకుండా నిర్వహించేలా కృషి చేస్తున్నాం

## ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** మెడికల్ బోర్డులో అవకతవకలు లేకుండా నిర్వహించేలా కృషి చేస్తున్నామని ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యాక్షుడు పోగుల ధర్మపురి అన్నారు. డివిజన్ ఆర్జీ–2 వైస్ ప్రెసిడెంట్ కొత్త సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఓసిపీ –3 ఎస్అండ్‌డి సెక్షన్‌లో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. దీనికిగాను ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. ఐఎన్టీయూసీ ఇప్పటి వరకు పెండింగ్ సమస్యల పైన నిర్విరామైనా పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఇందులో భాగంగానే 35 నుండి 40 సంవత్సరాల వరకు వయస్సు పరిమితి పెంచడం, లాభాల వాటా గతంలో కంటే 20,000 అదనంగా ప్రతి కార్మికునికి ఇప్పించడం జరిగిందన్నారు. అలాగే మెడికల్ బోర్డులో అవకతవకలు లేకుండా నిర్వహించేలా కృషి చేస్తున్నామన్నారు. 190/240 మాస్టారు నిండిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్సుగా ప్రమోషన్ ఇప్పియడంలో మేనేజ్మెంట్‌తో మాట్లాడి ఇప్పించడం జరిగింది మొత్తం సింగరేణి వ్యాప్తంగా 2349 మంది జనరల్ మజ్దూర్స్ ఈరోజు ప్రమోషన్ లెట ర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే భట్టి విక్రమార్కతో ఒప్పించి కాంట్రాక్ట్ కార్మికులకు 5000 రూపాయల బోనస్ ఇవ్వాలని ఒక చరిత్రాత్మకమైన నిర్ణయాన్ని సాక్షాత్తు రేవంత్ రెడ్డి శ్రీధర్ బాబులు ఐఎన్టీయూసీ అధినేత ఒప్పించి అమలు చేయడం జరిగిందన్నారు. అలాగే ఒడిస్సాలో నైని బ్లాక్‌లను కావాల్సిన పర్మిషన్లు ఇప్పించి బొగ్గు ఉత్పత్తికి సుగమం చేశారన్నారు. అలాగే నైనీ బ్లాక్ పైన 800 మెగా వాట్స్ పవర్ ప్లాంట్‌ని నిర్మించడానికి కృషి చేస్తున్నామన్నారు. గతంలో గెలిచిన టీబీజీకేఎస్ 10 సంవత్సరాలలో కార్మికులకు ఉన్న హక్కులను కూడా పోగొట్టి ఇటు సింగరేణి అటు కార్మిక వర్గాన్ని తీరని అన్యాయం చేసిందన్నారు. సాక్షాత్తు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు ప్రెస్ మీట్ పెట్టి టీబీజీకేఎస్ చేసిన అరాచకం అన్యాయం కార్మిక దోపిడి వల్లనే సింగరేణి ప్రాంతంలో టిఆర్ఎస్ ఓడిపోయిందని ఇకనుండి టీబీజీకేస్‌కి, టిఆర్ఎస్‌కి ఎలాంటి సంబంధం లేదని ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం జరిగింది అందులో భాగంగానే కార్మిక ఎలక్షన్లో కనీసం పోటీలో కూడా లేవని టీబీజీకేఎస్ గత వారం రోజుల క్రితం ధర్నాలు మీటింగ్లు అని చెప్పి కార్మికులను అయోమయానికి గురిచేస్తూ మైన్ మీద తిరుగుతున్నారని, కార్మిక వర్గమంతా ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని చందాలు అడుగుతున్నారన్నారు. గత పది సంవత్సరాలు పాలించింది మీరే కదా అని మైన్ మీద ఎదురు దాడికి దిగుతున్నారు గతంలో యూనియన్కు ఒక్క రూపాయి కూడా అవసరం లేదని చెప్పిన సంఘం వారు ఇప్పుడు చందారాయమని కార్మికులను వేధించడం శోచనీయ మన్నారు. ఈ గేట్ మీటింగులో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అయిరెడ్డిసంపత్ రెడ్డి వాసంశెట్టి మార్కండేయ, నాచగోని దశరథం, కొంగ రవీందర్, సత్యనారాయణ, అనంతరాములు, సురేష్ నవీన్ కుమార్, ప్రణయ్ రవీందర్ చంద్రమౌళి, తిరుపతి, వెంకటరాజాం, మదునయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



**ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనం సాక్షి)**ఎస్సీ వర్గీకరణను హర్షిస్తూ ఈనెల 23న నిర్వ హించే మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉపకులాల ఐక్యవేదిక కన్వీనర్ కత్తెర దేవదాస్ పిలుపునిచ్చారు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆత్మగౌరవ సభకు సంబంధించిన కరపత్రాన్ని దళిత సంఘాల నాయకులు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాటం ఫలితంగా సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పునిచ్చిందన్నారు ఎస్సీ వర్గీకరణను హరి స్తూ సిరిసిల్లలో మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు మండ లంలోని మాదిగ ఉప కులాలు అధ్యసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుండెల్లి దేవరాములు , చుంచు మల్లయ్య కా పెల్లి శ్రీనివాస్,, సుంచు సుధాకర్, సుంచు శ్రీనివాస్ ఎడ్ల వెంకటయ్య, ముక్క నరసయ్య, సుంచు రాజయ్య, మహిళలు,మాదిగ దండోరా నాయకులు పాల్గొన్నారు

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

**పెద్ద కొడప్గల్ 21 అక్టోబర్ (జనం సాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో సోమవారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సికింద్రాబాద్ లో ముత్యాలమ్మ పై దాడిని ఖండిస్తూ నిరసనలు చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ హిందువుల దేవి దేవతలపై దాడులు చేస్తే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. సనాతన ధర్మం అన్ని మతాలను గౌరవిస్తుందని సూచించారు. హిందువుల జోలికొస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని ధర్నాను విరమంపచేశారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేం



**ముస్తాబాద్ అక్టోబర్ 21 ( జనం సాక్షి)**శాంతి భద్రతల పరీక్షల కోసం వీధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేం వారి సేవలు స్మరించుకుంటూ. వారికి ఇవే మా ఘన నివాళులు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై గణేష్ పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణయ్య, కుమార్ ,కాసిం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ముత్తూట్ ఫైనాన్స్ మినీ బ్రాంచ్ సేవలు



**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 21 (జనం సాక్షి)**గాంధారి మండల కేంద్రంలో ప్రజల సౌకర్యంగా ముత్తూట్ సంస్థ వారు మండల కేంద్రంలో ముత్తూట్ మినీ బ్రాంచ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముత్తూట్ మినీ బ్రాంచ్ ను సంతోష్ కుమార్, జోనల్ మేనేజర్ రాజు, ముప్పాల రీజినల్ మేనేజర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజల సౌకర్యార్థం ఇక్కడ మినీ బ్రాంచ్ ను ప్రారంభించామని ముత్తూట్ మినీ బ్రాంచ్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం మండల కేంద్రంలోని దుర్గా నగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్, వ్యాపారవేత్తలు తాటి లింగం, బ్రాంచ్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి

## గోదావరిఖని టూటౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు



**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 21 (జనంసాక్షి) :** పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనివని, ప్రజా రక్షణ, శాంతిభద్రతలే పోలీసుల లక్ష్యంగా ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి పనిచేస్తూ ఎందరో అమరులైన వారందరిని స్మరించుకుందామని గోదావరిఖని టూ టౌన్ సీఐ ఎన్. ప్రసాద్ రావు అన్నారు. సోమవారం టూటౌన్ పోలీస్ స్టేషన్ ముందుగల కుర్సం బాపు సమా ధి వద్ద పోలీసు అధికారులు పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించి మాట్లాడారు. 1999 అక్టోబర్ 21 నాడు దొబ్బలపాడు వాగు వద్ద మావోయిస్టులు పేల్చిన ల్యాండ్ లైన్ సంఘటనలో గోదావరిఖని టూ టౌన్ కానిస్టేబుల్ కురుసం బాపు అమ రత్వం పొందడం జరిగిందన్నారు. అలాగే ఇతనితో పాటు ఆర్.ఎస్.ఐ సంజీవరెడ్డి ,పి.సి లక్ష్మీరాజ్యం ఏఆర్ పీసీ రవికుమార్ చనిపోవడం జరిగిందన్నారు. కురుసంబాపు 1993 బ్యాచ కానిస్టేబుల్ ఎస్టి సామాజిక వర్గానికి చెందిన వారని, నీలంపల్లి వాస్తవ్యుడని తెలిపారు. ఈ సంఘటన జరిగినప్పటి నుంచి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహి స్తున్నారని అన్నారు. పోలీసు వ్యక్తులు, వారి కుటుంబ సభ్యుల ఆత్మలను గౌరవించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రాణ త్యాగం చేసిన వారందరికీ నివాళులు అర్పించేందుకు జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అహ్మదుల్లా , సిబ్బంది ఓడేటి కృష్ణారెడ్డి, ద్రాసరి పవీణ్, చల్లూరి రాజయ్య, భార్గవ్ సంతోష్, చట్లూరి రాంచందర్, మునిగంటి మణి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి



**చొప్పదండి ,అక్టోబర్ 21 (జనం సాక్షి):** ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్సై అనూష పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి పోలీస్ స్టేషన్ లో సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఎస్సై అనూష సమక్షంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదాన శిబిరంలో ఎస్సై పోలీస్ సిబ్బందితో కలిసి రక్తదానం చేశారు పోలీస్ స్టేషన్లో రక్తదాన శిబిరం నిర్వహించిన సేవ్ ద లైఫ్ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు .సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 36 యూనిట్ల రక్తాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రి కరీంనగర్ కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. రక్తదాన శిబిరంలో రక్తం ఇచ్చిన వారిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు ముప్పిడి రాజ్ కుమార్, గవర్నమెంట్ సివిల్ హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ డాక్టర్ సిబ్బంది, చొప్పదండి మండల ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు క్రీడాకారులు

## ఉమ్మడి జిల్లాలకి విద్యార్థులు ఎంపిక



**గాంధారి ప్రతినిధి అక్టోబర్ 21 (జనం సాక్షి)**రాష్ట్ర స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్ సంగం కూ చెందిన బాణోత్ ఉష, కొర్రి సృజన లు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారా స్వామి తెలిపారు. ఈ నెల 19 కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో జరిగిన జిల్లాలో స్థాయి వాలీబాల్ క్రీడల్లో ఎల్లారెడ్డి జోన్ నుండి ప్రాతినిధ్యం వహించి మొదటి స్థానం సాధించారు, ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా నుండి పోటీపడిన వీరు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికన అయ్యారు, ఈ నెల 28 నుండి ఉమ్మడి కరీంనగర్ లోని బెల్లపల్లి లో జరిగి పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రం కూ ప్రాతినిధ్యం వహిస్తారని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. పాఠశాల కూ చెందినా విద్యార్థులు రాష్ట్ర స్థాయి కి ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు

## అంత్యక్రియలకు వెళ్లి అనంతలోకాలకు

**పిట్లం,అక్టోబర్21,(జనం సాక్షి)** మండల పరిధిలోని గౌరారం గ్రామానికి చెందిన మద్దెల సాయిలు(42)చెరువులో పడి మృతి చెందిన సంఘటన గౌరారం గ్రామంలో చోటు చేసుకుంది...స్థానిక ఏస్ఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం గౌరారం గ్రామానికి చెందిన మద్దెల సాయిలు,శనివారంనాడు అదే గ్రామానికి చెందిన కులస్తులు మరణించడంతో అంత్యక్రియలు పూర్తి చేసుకొని,చెరువులో స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ నీటిలో పడి మరణించాడు.మృతుని తల్లి పోచవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# కేటీఆర్ మతిస్థిమితం లేని మాటలు

## రైతు రుణమాఫీ కాలేదని అబద్ధ ప్రచారం చేస్తున్నారు

### ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా ,మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయలేదని బి.ఆర్.ఎస నాయకులు తప్పుడు ప్రచారాన్ని విమర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు. . 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 7 విడతల వారీగా చేయడంతో, చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదన్నారు. 2018 ఎన్నికల సమయంలో, 2019లో రుణమాఫీ చేస్తామని, అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణమాఫీ ఊసే ఎత్తలేదన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణమాఫీ 50 శాతానికి మించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి మాజీ ఎంపీపీ సందనవేణి సునీతు రాజేందర్ యాదవ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నుగిళ్ళ మల్లయ్య, సుద్దాల మాజీ సర్పంచ్ కొమ్ము సంపత్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై, అధికారులు ఉక్కుపాదం మోపాలి

## కలెక్టరుకు బిజెవైం వినతిపత్రం

**పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) :** జిల్లాలో అక్రమంగా సాగుతున్న మాదకద్రవ్యాల వినియో గంపై అధికారులు ఉక్కుపాదం మోపాలని భారతీయ జనతా యువమోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరుకు



వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా బిజెవైఎం పట్టణ అధ్యక్షుడు కుక్క వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి అనాసి వంశీ మాట్లాడుతూ, ఇతరప్రాంతాల నుండి గంజాయి వంటి మత్తు ప్రదార్థాలను తీసుకువచ్చి ఇక్కడి యువతకు అలవాటు చేస్తున్నారని తెలిపారు. గంజాయికి బానిసలుగా మారిన పలువురు యువకులు దొంగతనాలతో పాటు దాడులకు పాల్పడుతూన్నరని వివరించారు. ఇదే విషయమై పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను చేరవేసినా, మాదక ద్రవ్యాలను విక్రయించే వారిని గుర్తించడంలో విఫలం అయ్యారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు కల్పించుకొని మాదకద్రవ్యాలను విక్రయిస్తున్న, వినియోగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇరువురు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంథెన హర్షదీప్, ఆకాష్, వెంకటేష్, ఓమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయోడిన్ ఉప్పునే వాడండి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కే ప్రమోద్ కుమార్

**పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) :** ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని సోమవారం పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల లో సెమినారు ఏర్పాటు చేసి దీని పై అవగాహన కల్పించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె .ప్రమోద్ కుమార్, ఈ సందర్భంగా ఆలూరు డాక్టర్లు మాట్లాడుతూ మాట్లాడుతూ మనిషి రోజు తీసుకునే ఆహారంలో సూక్ష్మ మూలకం అయిన అయోడిన్ చాలా ముఖ్యమైనదనీ ఈ అయోడిన్ సూక్ష్మ ఖనిజము జీవక్రియ రేటును సమతుల్యం చేస్తూ థైరాయిడ్ ఉత్పత్తిని నియంత్రిస్తూ, ప్రోటీన్ జీవ క్రియలలో సహాయపడుతూ మరియు మెదడు అభివృద్ధికి ఎముకల పెరుగుదలకు సహాయపడుతుంది అని డాక్టర్ ఆర్. రాజమౌళి, ఎన్ .సి .డి. ప్రోగ్రాం అధికారి తెలిపారు.రోజు తీసుకునే ఆహారంలో తగినంత (150 మైక్రో గ్రాములు) అయోడిన్ లభ్యం కాదు కావున అయోడిన్ కల్పిన ఉప్పును వంటలలో వాడడం శ్రేయస్కరం. ఉప్పు లోని అయోడిన్ ఆవిరి కాకుండా ఉప్పు డబ్బా మూతను గట్టిగా పెట్టాలి.అయోడిన్ లోపం వలన గాయిటర్ వ్యాధి, ఐపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, మృత శిశు జననాలు, బుద్ధి మాన్యముతో పిల్లలు పుట్టడం, పిల్లల్లో శారీరక మరియు మానసిక పెరుగుదల లేకపోవడం, గర్భస్రావాలు జరగడం లాంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. అందుకే అయోడిన్ ఉప్పును వాడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి ,ఎన్సీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్,గణేషన్ స్థానిక కళాశాల ప్రిన్సిపల్ అశోక్,మధుసూదన్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్-2, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

## ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు



**పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) :** ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ లు కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు .సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 33 ) దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ లు తెలిపారు.ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దొడ్డె ఓదెలు సర్వే నెంబర్ 156 ఖాతా నెంబర్ 1001 లో 33 గుంటల వ్యవసాయ భూమి ప్రభుత్వం ద్వారా పొంది సాగు చేస్తున్నానని, ఇట్టి భూమిని 6 గుంటల మేర ఇతరులు ఆక్రమించారని సర్వేయర్ ద్వారా కొలతలు జరిపి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెలు మండల తహసిల్దార్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కాల్వశ్రీ రాంపూర్ మండలానికి చెందిన వేనిశెట్టి రమేష్ రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 167/ఏం/2 లోని తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 8 గుంటల భూమి ఇతరులకు అమ్మకుండా ఇనుగాల రాములు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కావున తనను వేధింపుల నుంచి రక్షించే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు ఆదేశాలు ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన మల్లేష్ గత సంవత్సరం తన కూతురి వివాహం చేశానని, కళ్యాణ లక్ష్మి చెక్కు గురించి అంతర్గాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను అడిగితే నాకు రాదని చెబుతున్నారని, తాను అన్ని విధాల కళ్యాణ లక్ష్మి చెక్కు పొందేందుకు అర్హుడనని, తనకు చెక్కు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు

## అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్



**పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) :** జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.పెద్దపల్లి సర్కిల్ లోని పెద్దపల్లి, ధర్మారం,కాల్వశ్రీరాంపూర్, ఓదెల మండలాలలో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని,కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు.ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి/సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) :** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల , దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మాజీ సర్పంచులు రిలే నిరాహార దీక్ష

**ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనం సాక్షి)** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచులు జిల్లా యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 2019 నుండి 2024 వరకు చేసిన మాజీ సర్పంచ్లు అభివృద్ధి కార్యక్రమాల పైన, రావాల్సిన బిల్లులు ఇప్పటి వరకు రాకపోవడం వారి కుటుంబాలు రోడ్డు మీద పడడం జరిగినది, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు ఒక సర్పంచ్ కి 10 లక్షల నుండి 80 లక్షల వరకు రావడం ఉన్నది కాబట్టి, మా నిరాహార దీక్ష చిలకలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లులు ఇప్పించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం ఈ కార్యక్రమానికి మేము చేస్తున్న పోరాటానికి రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాండ్ల ఎల్లం, చిట్టి వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

## ముత్తారం మండల అభివృద్ధి అధికారి సురేష్



**ముత్తారం (జనంసాక్షి )** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, ఆహార నాణ్యత ప్రమాణాలపై ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని,ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ముత్తారం మండల అభివృద్ధి అధికారి సురేష్ తెలిపారు. సోమవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉన్న ఆహారపు స్టాక్ నాణ్యతను పరిశీలించారు. కేజీబీవిలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న ఆహారం వివరాలు, వాటి నాణ్యత తదితర అంశాల పై నేరుగా తెలుసుకున్నారు.కేజీబీవీ పాఠశాల కిచెన్ పరిసరాలను, మధ్యాహ్నం అందించే భోజనాన్ని పరిశీలించారు .కేజీబీవీ పాఠశాలలో ఉదయం అందించే టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి భోజనాలు, సాయంత్రం స్నాక్స్ నాణ్యత ప్రమాణాలు ఎలా ఉంటాయని వివరాలను విద్యార్థులను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారం, త్రాగునీటి నాణ్యతపై రాజీ పడవద్దని, అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. పాఠశాలలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని, అలాగే పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని . విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన వస్తువులు వాడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వంట గది శుభ్రంగా ఉంచడంతో పాటు,తాజా కూరగాయలు వాడాలని తెలిపారు .అనంతరం పాఠశాలలోని పారిశుధ్య పనులను గ్రామపంచాయతీ సిబ్బందితో శుభ్రం చేపించి, శుభ్రం చేయించిన చెత్తాచెదారాన్ని ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ స్వప్న పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# టీచర్ ఎక్సలెన్స్-2024 అవార్డు అందుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుడిమిల్ల బలరాం




**జమ్మికుంట అక్టోబర్ 21 (జనం సాక్షి):**అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాదుకు చెందిన శారద ఎడ్యుకేషన్ సొసైటీఅండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బిర్లా మందిర్ ఆడిటోరియంలో ఆదివారం టీచర్ ఎక్సలెన్స్ అవార్డు 2024 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల నుండి టీచర్ ఎక్సలెన్స్ అవార్డుకు50 మంది ఉపాధ్యాయులు ఎన్నిక కాగా అందులో జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గుడిమిళ్ళ బలరాం కూడా ఎన్నికయ్యారు. ఈ అవార్డుకు ఎంపికైన గురుమిళ్ళ బలరాం ను శారద ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ స్కై లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పట్నం మనోహర్ అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా టీచర్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న గుడిమిల్ల బలరాం ను జమ్మికుంట మండల విద్యాధికారిని మంతెన హేమలత , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. సమ్మయ్య , కోరపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంతం రాజిరెడ్డి, ఉపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఎస్ .కుమారి ఉపాధ్యాయుని, ఉపాధ్యాలు తదితరులు అభినందించారు.

# న్యాయమూర్తుల గృహసముదాయంకు శంకుస్థాపన



**బోధన్, అక్టోబర్ 21 ( జనంసాక్షి ) :** బోధన్ లో పనిచేస్తున్న న్యాయమూర్తులకు గృహ వసతి కల్పనలో భాగంగా నిర్మించనున్న భవనాలకు సోమవారం రోజు ఆన్లైన్ పద్ధతిలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేందర్, జస్టిస్ అలి శెట్టి లక్ష్మీ నారాయణలు ముఖ్య అతిధులుగా పాల్గొని శంకుస్థాపన చేశారు. కార్యాక్రమ వీక్షణ కోసం బోధన్ ఆదనపు జిల్లా జడ్జి కోర్ట్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా జడ్జి కుంచాల సునీత అతిథులను ఆహ్వానించి భవన నిర్మాణ కార్యక్రమాలను వివరించారు. అనంతరం రాకాసీపేటలో గల నిర్మాణ స్థలంలో స్థానిక న్యాయమూర్తుల ఆధ్వర్యంలో భూమిపూజ నివ్వహించి సంప్రదాయ బద్ధంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. మూడు మతాలకు చెందిన పూజారులు వారి వారి పద్ధతిలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ అదనపు జిల్లా జడ్జి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్, ఇంచార్జ్ మేజిస్ట్రేట్ హరికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషా తల్ప సాయి, బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఈ. పోశెట్టి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. శ్యామరావు, ప్రభుత్వ న్యాయవాదులు గౌసుద్దీన్, బొగ్గుల రవీందర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఎస్ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, అప్సర్ పాషా, న్యాయవాదులు నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సంగం, హన్మంతరావు, గంగారెడ్డి, ఈశ్వర్, అడ్లూరి శ్రీనివాస్, బాణోత్ రమేష్. పోలీస్ సిబ్బంది కోర్ట్ సిబ్బంది, ˉ బి సిబ్బంది, కాంట్రాక్టర్ వెంకట రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనవసరమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని చూడకండి



**ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ హయాంలో చెట్లకు పుట్టలకు రోడ్లకు రైతుబంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిన చరిత్ర మీది, కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కలెక్టర్ల ఆధ్వర్యంలో రైతులతో చర్చించి రైతుబంధు నిజమైన అర్హులకు ఇస్తే బాగుంటుంది అది ఎలా ఎన్ని ఎకరాలకు అంటూ రైతుల యొక్క అభిప్రాయాలు తీసుకొని ప్రజా ప్రభుత్వంలో వారిని భాగస్వామ్యం చేసాము,గత పది సంవత్సరాలలో ఏ ఒక్కనాడు అయినా ఒక్క రైతుతో చర్చించారా? రైతు అని గుర్తించారా,మా ప్రజా ప్రభుత్వంపై పసలేని అనవసరమైన ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలని పలికారు,రైతన్నలారా ప్రజలారా బూటకపు బీఆర్ఎస్ పుట్టకో మాటను నమ్మకండి మోసపోకండి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకుంటుంది అందరికీ న్యాయం చేస్తుంది అన్నారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి, డైరెక్టర్ రాగం కుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ ,మద్దికుంట చీకోడు గ్రామ శాఖ అధ్యక్షులు దొనుకుల కొండయ్య కొప్పు రమేష్, యూత్ కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్, తాళ్ల విజయ్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ, జిల్లా కార్యదర్శి మిడిదొడ్డి భాను తదితరులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చొప్పదండి, అక్టోబర్ 21 (జనం సాక్షి ):**రైతు ల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆ దిశగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ , కొలిమి కుంట, భూపాలపట్నం, వెదురు గట్ట, చొప్పదండి గ్రామాల్లో సహకార సంఘం %డ% ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం లో రైతాంగం ఇబ్బంది పడకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ,తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మా దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తామని, చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, సింగిల్ విండో చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ ,మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ,డీసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పట్టణ శాఖ అధ్యక్షుడు ముద్దం తిరుపతి, మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి, నాయకులు పురం రాజేశం, మునిగాల సుధాకర్ , రాములు అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**బిచ్కుంద అక్టోబర్ 21 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద, మద్నూర్, జుక్కల్, కొడప్గల్ తదితర మండలాల్లో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం నాడు ర్యాలీలు నిర్వహించారు. బిచ్కుంద మండల కేంద్రంలో ఎస్సై మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలల విద్యార్థులతో పోలీస్ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలిస్తూ, పాత బస్టాండ్ నుంచి ర్యాలీ మొదలై అంబేద్కర్ చౌరస్తా, కొత్త బస్టాండ్ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించరు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజల సంరక్షణను బాధ్యతాయుతంగా చేపడుతున్న పోలీసుల సేవలు మరువలేనివన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మోహన్ రెడ్డి, ఏఎస్ఐ శంకర్, కానిస్టేబుళ్లు పాండురంగ్, నదీమ్, జీవన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు





## పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు

గాంధారి ప్రతినిధి అక్టోబర్ 21 (జనంసాక్షి) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(ఫ్లాగ్ డే) ని పురస్కరించుకొని గాంధారి మండల కేంద్రంలో పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులకు తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున వినమ్రతతో నివాళి అర్పిస్తు గాంధారి పోలీసు శాఖ వల్ల కొవ్వొత్తుల ర్యాలి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు, ఎ ఎస్ఐ గంగారాం, కానిస్టేబుల్, హోంగార్డులు, పోలీస్ శాఖ, బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం .. స్పందించిన అధికారులు



గాంధారి ప్రతినిధి (జనంసాక్షి):గాంధారి మండలంలో గల పలు గ్రామాలకు రాత్రి ఆకాల వర్షం చేత ఉత్తనూర్ 33 కెవి లైన్లో అంతరాయం ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి వర్షం కారణంగా అటువైపుగా బైకులు వెళ్లకపోవడంతో కాలినడకన 2 కిలోమీటర్లు వెళ్లి అర్ధరాత్రి 33 కెవి ఇన్సులేటర్ మార్చేసి విద్యుత్ ను పునరుద్ధరించారు. ఈ సమయంలో ఎల్లారెడ్డి డిఈ విజయ సారధి ఆధ్వర్యంలో ఏడిఈ మల్లేష్, ఏఈ లక్ష్మణ్, తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. వీరిని కామారెడ్డి ఎస్ ఈ రమేష్ బాబు, తోపాటు గ్రామస్తులు ఎంతో ఆనందంతో గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



ఎడపల్లి,(జనంసాక్షి): మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జాన్కంపేట్ సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ ఎడపల్లి మండల తహశీల్దార్ ధన్వాల్ నాయక్ కు వినతిపత్రం సమర్పించారు వెంటనే ఎడపల్లి మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

### అదనపు కట్నం కోసం వేధించిన భర్తకు జైలు

ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి):అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు రూ. 10000/- రూల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు వెల్లడించినట్లు ముస్తాబద్ ఎస్.ఐ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ. దోమకొండ మండలం తుల్జాపూర్ గ్రామానికి చెందిన సుంకరి రాజు కు ముస్తాబద్ మండలం గూడెం గ్రామనికి చెందిన మేఘమాల తో 2010 సంవత్సరంలో వివాహం జరి గింది. వీరికి ఒక అబ్బాయి సంతానం కలుగగా, కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు గురిచేసేవాడు. వేధింపులు భరించలేక 2015 సంవత్సరంలో ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ సుంకరి రాజు పై ఫిర్యాదు చేసింది.

# ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావుకుకే మా మద్దతు

### ట్రస్మా సభ్యులు

పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) : మెదక్,కరీంనగర్, నిజామాబాద్,ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఓటర్ నమోదులో భాగంగా సోమవారం పెద్దపల్లి జిల్లాలో పర్యటిస్తూ ఓటర్ నమోదును వివరిస్తున్నారు. దీనిలో భాగంగా గాయత్రీ విద్యానికేతన్ పాఠశాలలో ట్రస్మా పెద్దపల్లి జిల్లా కరస్పాండెంట్ మిత్రులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ అందరిని ఓటు నమోదు చేసుకో వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పాఠశాలలో కళాశాలలో పనిచేసే వారు ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రస్మా సలహాదారులు ఆర్వి రమణారావు,



ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంకి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కేశవరెడ్డి, సెక్రటరీ బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీధర్, సంజీవరెడ్డి, ఓదేలు, మోహన్ రాజ్, శైలజ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



## రైస్ మిల్లు అనుమతి వెంటనే రద్దు చేయాలి

పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) : రామగిరి మండలం కల్వచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ని కృష్ణ వేణి పాఠశాల ఎదుట గృహాల సముదాయం లో రైస్ మిల్లు నిర్మిస్తున్నారని వెంటనే అనుమతి రద్దు చేసి పనులు నిలిపి వేయాలని గ్రామస్తులు ప్రజావాణి లో ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కొన్నేళ్లుగా నివాసాలు ఉంటున్న ఇళ్ల మధ్యలో రైస్ మిల్ ఏర్పడితే దాని నుండి వచ్చే దుమ్ము ధూళి తో అనారోగ్యాల పాలవుతామని, పాఠశాల లో చదివే విద్యార్థుల ఆరోగ్యాలు దెబ్బ తింటాయన్నారు. వెంటనే స్పందించి చర్యలు చేపట్టి తమ ప్రాణాలు కాపాడాలని అదనపు కలెక్టర్ కి విన్నవించారు. వినతి పత్రం అందించిన వారిలో ప్రభాకర్, సదా శివ, సత్యనారాయణ, మల్లయ్య తో పాటు పలువురు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్ విండో చైర్మన్



ముస్తాబాద్ అక్టోబర్ 21 (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో తెర్లుమద్ది ,సేవలతండ, గన్నెవానిపల్లి ,తుర్కపల్లి రామలక్షమనపల్లి , గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు, రైతుల నుండి తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వము తీసుకుంటుంది రైతులెవరు కూడా ఆందోళన చెందొద్దు, వడ్లను వారపెట్టిన తర్వాత కాంట్రాక్ట్ చేయడం జరుగుతుంది, దీని రైతులు దృష్టిలో పెట్టుకొని సిబ్బందికి సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామ్ రెడ్డి డైరెక్టర్లు రాగం కొమురయ్య ,మామిళ్ళ శ్రీకాంత్ లకావత్తు మున్న ,కదిరె సత్య గౌడ్ ,మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కలకొండ కిషన్ రావు , మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య మాజీ సర్పంచులు కర్ణాకర్, ఈసరి కృష్ణ ,రేసు లక్ష్మి మల్లేశం ,కాశోల పద్మ దుర్గ ప్రసాద్, దమ్మ రవీందర్ రెడ్డి సొసైటీ సీఈఓ కృష్ణ కొనుగోలు కేంద్రాల సిబ్బంది రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు

## నూతన నియామకం



పెద్ద కొడప్గల్ (జనంసాక్షి): భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షునిగా పెద్ద కొడప్గల్ మండలం పోచారం తాండ కి చెందిన బర్దావల్ రామ్ సింగ్ నియమితులు అయ్యారు. రామ్ సింగ్ కు రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ నియామక పత్రం అందజేశారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రామ్ సింగ్ తెలిపారు. త్వరలోనే జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు. రామ్ సింగ్ కు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## పోలీసు అమరవీరులకు ఘన నివాళులు



ఎడపల్లి, అక్టోబర్ 21 ( జనంసాక్షి ) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. విధినిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా రక్తదానం

యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 21 (జనంసాక్షి) : పోలీస్ అమర వీరులు దినోత్సవం సందర్భంగా ఈవీఎస్ ఫౌండేషన్ చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. సోమవారం స్థానిక షిర్కే బస్టాండ్ వద్ద 35 మంది రక్తదానం చేశారని తెలిపారు. అలాగే నేటి సమాజంలో పోలీస్ పాత్ర వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే విధి నిర్వహణలో తమ ప్రాణం కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారెల్లి రాజిరెడ్డి, జీ. రాజేష్, ఎం. కిషన్ రెడ్డి, తిరుపతి, దేవనపల్లి చక్రపాణి, శశీకు మార్, తిరుపతి రెడ్డి, రాములు, ఇరికి రాజేశ్వరి, అవినాష్, సారయనాయక్, కుమార్ పాల్గొన్నారు.





## మాలల మహా పాదయాత్ర

### పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి,అక్టోబర్ 21(జనంసాక్షి) : ఏస్సి వర్గీకరణ కు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర ను చేపడుతున్నట్లు జై భీమ్ సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు కట్టేకోల మధు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మహా పాదయాత్ర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ అక్టోబర్ 25 నుండి డిసెంబర్ 1 వరకు భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మహా పాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి నవంబర్ 11 న పాదయాత్ర చేరుకుంటుందని పేర్కొన్నారు. నవంబర్ 11 న పాదయాత్ర పెద్దపల్లి కి వస్తున్న మాల సోదరులు అధిక సంఖ్య లో హాజరై విజయవంతం చేసి హక్కులను సాధించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గీసా రాజు, కాసార్ల సాంబ శివ రావు, మాదాసు చంద్రు, ప్రభాకర్, మహేందర్, అంబటి లక్ష్మి నారాయణ, కట్టేకోల రామ్మూర్తి, గంధం కుమార స్వామి, నగేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డు ని అభినందించిన సూపరింటెండెంట్ ఆర్ ఎం ఓ



పెద్దపల్లి(జనంసాక్షి) : గతవారం రోజుల క్రితం ప్రభుత్వ వైద్యశాలలోనీ క్యాజువాలిటీ దగ్గర తులంన్నర బంగారు గొలుసు పోగొట్టుకున్న అంతర్గం కి చెందిన మహిళ. ఆ విషయం తెలుసుకున్న సెక్యూరిటీకలవేని స్వామి సకాలంలో స్పందించి బంగారు గొలుసు వెతికి తిరిగి అప్పగించారు. పేషెంట్ మరియు వాళ్ళ బంధువులు సంతోషం తో కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న సూపరిండెంట్ డా. శ్రీధర్ కలవెనీ స్వామి నీ శాలువాతో సత్కరించి చేసిన మంచి పనిని అభినందించారు.

## పేదవాడిని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆదరించండి. యాదగిరి శేఖర్ రావు



సుల్తానాబాద్,అక్టోబర్ 21(జనంసాక్షి) : పేద వాడిని రానున్న ఎమ్మెల్సీ పట్టభద్రుల నియోజకవర్గం కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజాంబాద్ నుండి గెలిపించాలని ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ఓటును అభ్యర్థించారు. సోమవారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు హాజరై ఓటును అభ్యర్థించారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ ఎంతోమంది డబ్బు ఉన్నవాళ్లు ఎమ్మెల్సీగా గెలవాలని ప్రయత్నం చేస్తున్నారని కానీ తాను పూర్తిస్థాయిలో పైసా లేకుండా పనిచేస్తానని తనను ఆదరిస్తే అందరికీ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఆదరించి గెలిపిస్తే జీవితాంతం రుణపడి ఉండే వ్యక్తిని తానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఎస్ పాఠశాల కరస్పాండెంట్ డైరెక్టర్ మాటేటి సంజీవ్ కృష్ణప్రియ, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు బుచ్చిరెడ్డి ,అల్లంకి శ్రీనివాస్ ,భూసారపు రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.